# పోల్చి చూడండి - బిఎస్ఎన్ఎల్ఇయుకు అఖండ విజయం చేకూర్చండి!

| బిఎస్ఎన్ఎల్ఇయు గుర్తింపు కాలంలో (డిసెంబరు 2004 నుండి డిసెంబరు 2008 వరకు) సాధించింది | | ఎన్ఎఫ్‌టిఇ గుర్తింపు కాలంలో (2002 అక్టోబరు నుండి 2004 అక్టోబరు వరకు) సాధించింది, ఆ తరువాత చేసింది |
|---|---|---|
| 1. | ఉద్యోగులందరికీ వర్తించే అనేక ఆర్థిక ప్రయోజనాలు సాధించి చరిత్ర సృష్టించింది. | ఒక్కటి కూడా సాధించలేదు. |
| 2. | పే అనామలీన్ కమిటీ రిపోర్టును బిఎస్ఎన్ఎల్‌చే ఆమోదింపజేసి డిఓటి ఆమోదానికి పంపించి త్వరలో పరిష్కారం జరిగే స్థితికి తెచ్చింది. | ఈ సమస్య పరిష్కారం సాధ్యం కాదని మేనేజిమెంటు అనగా అంతటితో విరమించింది. |
| 3. | బిఎస్ఎన్ఎల్‌లో చేసిన సర్వీసును లెక్కించి 4/7/8 సంవత్స రాలకు గరిష్టంగా 4 ప్రమోషన్లు వచ్చే విధంగా మెరుగైన ప్రమోషన్ పాలసీ ఒప్పందాన్ని సాధించింది. | 16/26 సంవత్సరాల ప్రమోషన్లనే తదుపరి వేతన సవరణ జరిగే వరకూ అనగా 31.12.2006 వరకూ కొనసాగాలని తప్పుడు ఒప్పందం చేసుకొన్నది. |
| 4. | ప్రమోషన్ పాలసీలో ఎస్‌సి/ఎస్‌టి ఉద్యోగులకు ప్రమోషన్ అర్హత స్టాండర్డ్స్ రిలాక్సేషన్‌కు, రాజ్యాంగం కల్పించిన రక్షణల అమలుకు హామీ సాధించింది. ఎస్‌సి/ఎస్‌టి ఉద్యోగులకు ఒకటి, రెండు సంవత్సరాలు ముందుగా కొత్త ప్రమోషన్ పాలసీ ప్రకారం ఇచ్చే ప్రమోషన్లు సాధించేందుకు కృషి చేస్తున్నది. | ఎన్ఎఫ్‌టిఇ, ఎఫ్ఎన్‌టిఓలు 1983లో సంతకం చేసిన ఓటిబిపి ఒప్పందంలోగానీ, 1999లో సంతకం చేసిన రీస్ట్రక్చర్ కేడర్స్ ఓటిబిపి/బిసిఆర్ ఒప్పందంలోకానీ ఎస్‌సి/ఎస్‌టి రిజర్వేషన్ల ప్రస్తావనే లేదు. |
| 5. | అనేక పోరాటాలు చేసి 10 సంవత్సరాలకు ఒకసారి బదులు ఐదు సంవత్సరాల కొకసారి వేతన సవరణకు వీలుగా ఆర్డర్లు సాధించింది. | ఈ పోరాటాలలో పాల్గొనలేదు. |
| 6. | వేతన సవరణ డిమాండ్స్ కోసం సిపిఎస్‌టియు పిలుపు ననుసరించి 20.8.08 సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నది. | ఈ సమ్మెలో ఇష్టముంటే పాల్గొనండి లేకుంటే లేదని చెప్పి అనేక సర్కిల్/జిల్లా/బ్రాంచి శాఖలు పాల్గొనకుండా చేసింది. |
| 7. | అనేక పోరాటాలు చేసి 15.12.2008న వేతన సవరణ చర్చలు ప్రారంభమయ్యేలా చేసింది. ఇంటరిమ్ రిలీఫ్ డిమాండ్‌ను డిఓటి ఆమోదానికి పంపేలా చేసింది. | ఈ పోరాటాలలో పాల్గొనలేదు. |
| 8. | ఎగ్జిక్యూటివ్స్, నాన్-ఎగ్జిక్యూటివ్స్ అందరినీ కలిపి ఐక్య పోరాటాలు చేసి బిఎస్ఎన్ఎల్ డిజిన్వెస్ట్‌మెంట్‌ను ఆపింది. ఎక్విప్‌మెంటు టెండరు కొనుగోలు రద్దు కాకుండా ఆపింది. ప్రైవేటు టెలికం కంపెనీల కన్నా ముందుగా బిఎస్ఎన్ఎల్‌కు 3జి స్పెక్ట్రమ్ కేటాయింపు జరిగేలా చేసింది. | తన గుర్తింపు కాలంలో ఇటువంటి ఐక్య పోరాటం ఒక్కటి కూడా చేయకపోగా సంస్థను కాపాడేందుకు ఐడిఎ పే స్కేలు పై ఉద్యోగు లకు ఇచ్చే పెన్షన్‌ను తగ్గించి సిడిఓ పే స్కేల్సుపై ఇవ్వాలని మేనేజిమెంటుకు లెటరు రాసింది. |
| 9. | కార్మికవర్గ విశాల ఐక్య పోరాటాలలో పాల్గొని ప్రభుత్వ రంగాన్ని, పెన్షన్‌ను, ఉద్యోగభద్రతను కాపాడింది. ప్రభుత్వ రంగాన్ని కాపాడటం ద్వారా ఎస్‌సి/ఎస్‌టి రిజర్వేషన్లను కాపాడింది. | ఇష్టముంటే పాల్గొనండి, లేకుంటే లేదని చెప్పి ఈ పోరాటాలను బలహీనపరచి ప్రైవేటీకరణ విధానాలకు, తద్వారా ఎస్‌సి/ఎస్‌టి రిజర్వేషన్ల రద్దుకు సహకరించేందుకు ప్రయత్నించింది. |

## ఎన్నికల తేది 21-1-2009 ఎన్నికల గుర్తు - సెల్ ఫోన్

# 7

## BSNL Employees Union
## (BSNLEU)

